# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 7 డిసెంబరు 2025 8 పేజీలు


## కలెక్టరేట్‌లో అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్:** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు న్యాయం లభించేలా రాజ్యాంగంలో కీలకమైన హక్కులు అందించారని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు అపూర్వమని అన్నారు. అణగారిన వర్గాల సాధికారత, అంటరానితనం నిర్మూలన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమే ప్రాణాధారం

**రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మనందరి బాధ్యత**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి .ఈశ్వరయ్య**

భారతదేశంలో నేడున్న పరిస్థితులలో మనకు భారత రాజ్యాంగమే ప్రాణాధారమని ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య స్పష్టం చేశారు శనివారం తిరుపతి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం కు అంబేద్కర్ 96వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వార్త మెయిన్ పేజీలో

## సోషల్ మీడియా ద్వారా..
# ప్రజల్లోకి చొచ్చుకెళ్లాలి

**- సీపీఐ రాష్ట్ర సోషల్ మీడియా వర్క్ షాప్ ప్రారంభించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు పి.హరినాథ్ రెడ్డి**

సోషల్ మీడియా ద్వారా ప్రజలలోకి విస్తృతంగా చొచ్చుకెళ్లాలనీ సిపిఐ జాతీయ సమితి సభ్యులు పి .హరినాద్ రెడ్డి పిలుపు ఇచ్చారు.సిపిఐ రాష్ట్ర సోషల్ మీడియా వర్క్ షాప్ బైరాగిపట్టిడ లోని గంధంనేనీ శివయ్య భవన్‌లో ప్రారంభమైంది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పి. హరినాద్ రెడ్డి ప్రారంభించారు.

వార్త మెయిన్ పేజీలో

# నామమాత్రంగా జడ్పీ మీటింగ్

- పెండింగ్ బిల్లులు చెల్లించాలని సభ్యులు డిమాండ్
- ఎంపీ, ఎమ్మెల్యేలు గైర్హాజరు

**విశాలాంధ్ర- చిత్తూరు:** జిల్లా పరిషత్ సర్వసభ సమావేశం శనివారం నామాత్రంగా జరిగింది. ఈ సమావేశం జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మినహా మిగతా ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు ఎమ్మెల్యేలు తో పాటు పలువురు జడ్పిటిసిలు ఎంపీపీ కూడా గైర్హాజరు కావడం విశేషం. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం లో పలువురు ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ప్రధాన సమస్యల పై ప్రత్యేక చర్చ జరగకపోవడంతో ఈ సమావేశం నామాత్రంగా ముగిసింది. ప్రధానంగా నాడు నేడు ఉపాధి హామీ బిల్లులు చెల్లింపులు జరుగుతున్న జాప్యంపై పలువురు జడ్పిటిసిలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో గోకులం షెడ్లను అనర్హులకు మంజూరు చేశారని పలువురు సభ్యులు ఆరోపించారు. నాడు నేడు కింద చేసింది పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చెల్లించే విధంగా సహకరించాలని పలువురు సభ్యులు అధికారులకు విన్నవించారు. ఉపాధి హామీ పనులు కూడా చేసిన పనులకు

2లో

## విభిన్న ప్రతిభావంతులకు..
# ప్రభుత్వం అండ

- దివ్యాంగుల కోసం ప్రత్యేక హౌసింగ్ కాలనీ : కలెక్టర్

**విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్:** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ..

2లో

## జడ్పీ మీటింగ్

**(మొదటి పేజీ తరువాయి)** బిల్లులు మంజూరులో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నానని ఆరోపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జోక్యం చేసుకొని ఎక్కడైనా అర్హత కలిగిన రైతులు ఉంటే వారికి సంబంధించి దరఖాస్తుల అందిస్తే గోకులం షెడ్లు మంజూరు చేస్తామని తెలిపారు. నాడు నేడు పనులకు సంబంధించి నిధులు పరంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని చెప్పారు. ఎంపీపీ లకు గౌరవేతనం అందడం లేదని వెంటనే నిధులు కేటాయించాలని ఎంపీపీలు కలెక్టర్‌కు విన్నవించారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సంయుక్తంగా కలిసి కృషి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు గోకులం షెడ్లు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు తిరుపతి డిఆర్ఓ నరసింహులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అండ

**(మొదటి పేజీ తరువాయి)** దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చిందని, 'ఇంద్రధనస్సు' పేరుతో ఏడు ముఖ్య కార్యక్రమాలు అమలులో ఉన్నట్లు వెల్లడించారు. ప్రతి దివ్యాంగుడికి ఇంటి వద్దకే నెలకు రూ.6 సామాజిక భద్రతా పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. విద్య అభ్యసించే పిల్లల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల వద్దకే పెన్షన్ అందించే కొత్త విధానాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. టిడ్కో గ ృహాల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో హౌసింగ్ కాలనీల గ్రౌండ్ ఫ్లోర్‌ను దివ్యాంగులకు కేటాయించడం మంచి పరిణామమని అన్నారు. తిరుపతి నగరంతో పాటు పరిసర గ్రామాల్లోని దివ్యాంగుల కోసం ప్రత్యేక హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ 2025 పోటీల్లో పతకాలు సాధించిన తిరుపతి జిల్లాకు చెందిన క్రీడాకారులను అధికారులు అభినంది ంచారు. వారి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హ్యాండ్ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణతదితర ప్రజాప్రతినిధులు, విభిన్న ప్రతిభావం తుల విద్యార్థులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ..

**విశాలాంధ్ర - వి. కోట:** మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ వెంకటగిరికోట గ్రేటర్ ఆధ్వర్యంలో వృధ్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఏ. కే. తమీమ్ ఖాన్ శనివారం మండల కేంద్రంలోని సంఘమిత్ర వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులతో కలసి సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొంది నివసిస్తున్న వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం పై ఆరా తీశారు. ప్రస్తుతం చలికాలం దృష్టిలో ఉంచుకొని వారిని వెచ్చగా ఉండేలే చేసేందుకు దుప్పట్లు అందజేశారు. ఈసందర్భంలో క్లబ్ అధ్య క్షుడు తమీమ్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో సహాయం అవస రమైన వర్గాల పట్ల స్వచ్ఛ మైన సేవలను నిజాయితీతో బాధ్యతగా అందించడం లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల బాధ్యతగా ఉన్నామని అన్నారు.కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ఇంద్రేష్ యాదవ్, ట్రెజరర్ సయ్యద్ సాదాత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:-** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) బి. ఎన్. కండ్రిగ మండల శాఖ నూతన కార్యవర్గం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం ఎస్టీయూ సీనియర్ నాయ కులు యువశ్రీ మురళి, లక్ష్మయ్య, గజేంద్ర పర్యవేక్షణలో ఏకగ్రీ వంగా ఎన్ను కున్నారు.అధ్యక్షులుగా రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా ముని శేఖర్, ఆర్థిక కార్యదర్శిగా జగన్నాథం, గౌరవ అధ్యక్షులుగా నాదెండ్ల మురళి, గౌరవ సలహాదారుగా పార్థసారథి, ఉపాధ్యక్షులుగా చైతన్య, లీలాప్రసాద్, బాలసుబ్ర మణ్యం, రవి,జగదీష్, కార్యదర్శులుగా ప్రవీణ, పద్మావతి, తిరుమలరావు, సురేష్ , బాలాజి,సుమన్ రావు, మహిళా కన్వీనర్ గా అనిత, సి.పి.ఎస్. కన్వీనర్ గా వినోద్, పవన్, మైనారిటీ కన్వీనర్ గా మీర్జాన్ భీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా కౌన్సిలర్లుగా యువశ్రీ మురళి, లక్ష్మయ్య, నల్లపాటి సురేష్,వెం కటేష్, గజేంద్ర కుమార్,శారదమ్మ, జగన్నాధం తదితరులు ఎన్నికైనారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణతో పాటు ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ క ృషి చేస్తుందని తెలిపారు

## గిరిజనకుల నిత్యావసర సరుకులు పంపిణీ

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యానాయుడు జ్ఞాపకార్థం శనివారం తొట్టంబేడు మండలం ఇలగనూరు పంచాయతీ గురవ య్యనాయుడు గిరిజన కాలనీలో పేదలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో ప్రతియేటా గిరిజనులకు సరుకులు అందచేస్తున్నట్లు గాలి చలపతినాయుడు ఈ సందరరేగా చెప్పారు. కార్యక్రమంలో గాలి మురళి నాయుడు, వట్టికుండల మునిరత్నంనాయుడు, లెక్కల రవినాయుడు, ముని కుమార్, కురుగొండ బుజ్జి నాయుడు, పెయ్యిలు కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

**- అక్షింతల కృష్ణ యాదవ్**

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని టీడీపీ శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం అమ్మ పాళెం గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. స్వతంత్ర్య భారతదేశ మొదటి ఆర్థిక శాఖ మంత్రి అని లెలలిపారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ క్యాక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బత్తిరెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, రామచంద్రయ్య, గోపాలకృష్ణ, దొరైరాజ్, సుభాషిణి, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి..

**విశాలాంధ్ర - వి. కోట:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యువరాజ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శుక్రవారం మండలంలో జరిగిన ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ సమావేశంలో సభ దృష్టికి వచ్చిన దళితుల కాలనీల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయం సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యల త్వరితగతిన పరిష్కారానికి చర్యలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల విద్యాశాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నులిపురుగుల నివారణ చర్యలు

**విశాలాంధ్ర - రామకుప్పం :** మండల పరిధిలోని పాడి పశు వులకు నులిపురుగుల నివారణకొరకు అవసరమైన సంరక్షణ చేయాలని సంగం డైరీ జోనల్ మేనేజర్ అమ్మినేని రవి తెలిపారు శనివారం మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీకి చెందిన నక్క బాలేపల్లి గ్రామంలో సంగం డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు నులిపురుగుల నిర్మూలన వల్ల ఆవు ఆరోగ్య పరిస్థితి, పాల నాణ్యత ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు అనంతరం నులిపురుగుల నివారణా మందులను పంపిణీ చేశారు కార్యక్రమంలో మేనేజర్ అనిల్ కుమార్ పశు వైద్యాధికారి ప్రభాకర్ సూపర్వైజర్ సురేష్, మురళీమోహన్, అనంతప్ప, రమేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకరప్ప రైతుల పాల్గొన్నారు.

## జన సైనికులచే పేదలకు దుప్పట్లు పంపిణీ

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట దిత్య తుఫాన్ కారణంగా మన్నారుపోలూరులో సచివాల నందు వ ృద్ధులకు ఐదు రోజుల నుంచి వర్షం కారణంగా చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పవన్ కళ్యాణ్ సూర్తితో జనసైనికులు పేద ప్రజలకు అండగా ఉండాలని పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేన పార్టీ సూళ్లూరుపేట ఆధ్వర్యంలో శంకు సురేష్ సహకారంతో సుమారు 300 మందికి దుప్పట్లు బిస్కెట్లు పండ్లు పంచడం జరిగినది.ఈ కార్యక్రమకి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఆఫీస్ ఇన్చార్జి జమీర్ , నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి కారంపొడి క ృష్ణారెడ్డి , మరియు వేటూరి రవి వారి చేతులు ముందగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకులు షేక్ మాభాష,ఆవుల రమణ,నక్క హరిబాబు, కయ్యాల కోటి, ఆవుల దాస్, సాగి హరి,ప్రవీణ్ వీర మహిళలు పద్మజ, సుజాత, పాల్గొన్నారు.

## మామిడి రైతుల చలో చిత్తూరు కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర- చిత్తూరు:** ఎస్టియు ఆఫీసు నందు.మామిడి రైతుల ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీ సభ్యుల సమావేశం..మునీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి. సి.మునీశ్వర్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి బంగారు మురళి లు మాట్లాడుతూ. మామిడి రైతులకు బకాయిలు 8 రూపాయలు గుజ్జు పరిశ్రమలు వెంటనే ఇవ్వాలని. 6 నెలలుగా ఇవ్వకపోవడం వల్ల. ఆలస్య రుసుము కూడా రైతులకు ఇవ్వాలని. ఇప్పటికే చాలా మార్లు. ప్రభుత్వ అధికారులను. అధికార పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా.. ఇంతవరకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని. మళ్లీ రాబోయే సంవత్సరం మామిడి పంటకు దుక్కులు దున్నడం.మందులు కొట్టడం.ఇతర సస్యరక్షణకు పెట్టుబడి కూడాపెట్ట లేని పరిస్థితి రైతులకు నెలకొందని . రైతులకు ఇవ్వాల్సిన బకాయిల కోసం ఈనెల 22వ తేదీనచిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్దకు చలో కలెక్టర్ రేటు కార్యక్రమం నిర్వహించదాలిచామని రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.కలెక్టరేట్ వద్ద జరిగేటువంటి కార్యక్రమంలో రాబోయే సంవత్సరం మన మామిడిని ఎలా అమ్ముకోవాలి. ప్రభుత్వ నుంచి మనకు ఏ ఏ సదుపాయాలు అవసరమో సమగ్రంగా చర్చించుకొని అధికారులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు.మన ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు సమావేశానికి పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కే.సురేంద్రన్, సంజీవరెడ్డి,మునిరత్నం నాయుడు,ఉమాపతి నాయుడు, మోహన్ రెడ్డి, సందీప్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర - పాకాల :** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం పాకాల పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ శాఖ అధికారి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాఖ గ్రంథాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన క ృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మహతి ఫౌండేషన్ పిఈఎస్ ఆసుపత్రి వారిచే ఉచిత చికిత్స శిబిరం

**విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి:** బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఇఎస్ ఆసుపత్రి డాక్టర్లచే ఉచిత చికిత్స శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు మహతి ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులు తెలియజేశారు. ఈ చికిత్స శిబిరంలో గుండె ఊపిరితిత్తులు కడుపు కళ్ళు మెదడు కాళ్లు తదితర రుగ్మతలకు చూడడం జరుగుతున్నదని నిర్వాహకులు తెలియజేస్తున్నారు .ఈ చికిత్స శిబిరానికి వచ్చే వారికోసం మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పిస్తున్నట్లు పరీక్షించిన అనంతరం తదుపరి చికిత్స కోసం రోగులను ఉచితంగా తరలించి చికిత్స చేయించడం జరుగుతుందని మహతి ఫౌండేషన్ ఫౌండర్ నాగరాజు తెలియజేశారు.

## పురపాలక కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట :** సూళ్లూరుపేట పురపాలక సంఘ కార్యాలయంలో సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 65వ వర్ధంతి మరియు సంస్మరణ దినం (మహా పరిణిర్వాణ దివస్) నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగముగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పి. శ్రీనివాస్ , రెవెన్యూ ఆఫీసర్ పి.యం.వి. నారాయణ రెడ్డి , రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.రమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర -పిచ్చాటూరు :** దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70 వ వర్ధంతి సందర్భంగా పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ సుగ్రప్రియ వెంకటేశులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ సుగ్రప్రియ వెంకటేశులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, నివాసం, బావ ప్రకటన కు న్యాయం లభించేలా భారత రాజ్యాంగంలో కీలకమైన హక్కులు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ ప్రకాష్, హేంద్రి, ఏకాంబరం, తిరుమలై, నాగరాజ్, మణి, వజ్రవేల్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ల వాడకంపై పోలీసుల అవగాహన

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట:** ద్విచక్ర వాహనదారులలో హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం లొ భాగంగా శనివారం సూళ్లూరుపేట లొ ఉన్న పెట్రోల్ బంక్స్ యాజమాన్యం వారితో మీటింగ్ ఏర్పాటు చేసి, ఈ నేల 15 నుండి హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వస్తే ఇవ్వ వద్దు అని, దీనికి సంబంధించి నో -హెల్మెట్ నో - పెట్రోల్ అనే నినాదం తో ఫ్లెక్సీ లను పెట్రోల్ బంకులు దగ్గర ఏర్పాటు చేసి, ద్విచక్ర వాహన దారులలో అవగాహన కల్పించడం మరియు కంపెనీలకు, కాలేజీలకు హెల్మెట్ దరించకుండా ద్విచక్ర వాహనాలలో వచ్చే వేయిని రానివ్వద్దు అని కోరుతున్నట్లు, ఆ విధంగా నడుచుకొని అనగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి రూ. 1000/- ఫైన్ విధించడం జరుగుతుంది అని సిఐ మురళీక ృష్ణ, తెలియ చేశారు.

## హిందూమతం చైతన్యానికి ఆర్ఎస్ఎస్ ప్రతీక

**విశాలాంధ్ర -కల్లూరు:** హిందూమతం చైతన్యానికి ఆర్ఎస్ఎస్ ప్రతీకని స్వయంసేవక్ సంఘ్ పరిరక్షకులు అన్నారు. పులిచెర్ల మండలం కలూరులో శనివారం హిందూ సమ్మేళనం కోసం ముందస్తు యోజన సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో ఆర్ ఎస్ ఎస్ బలోపేతం హిందూ మతం చైతన్యం,దేశ ఐక్యత తదితరు వాటి గురించి సమగ్రంగా చర్చించారు.అనంతరం కొత్తపేట,మంగళంపేటలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్ద ఎత్తున హిందూ పరిరక్షకులు పాల్గొన్నారు.

## బోరు నుంచి ఉబికి వస్తున్న నీళ్లు

### - శ్రీకాళహస్తిలో పెరిగిన భూగర్భ నీటిమట్టం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూగర్భ నీటిమట్టం భారీగా పెరిగింది. వరుసగా వస్తున్న తుపాన్లు కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మొన్నటివరకు మోంత తుపాన్ కారణంగా వర్షాలు వచ్చాయి. దిత్వా తుపాన్ వల్ల భారీ వర్షాలు రావడంతో చెరువులు, గుంటలు, నిండిపోయాయి. వాగులు, వంకలు, కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో భూగర్భ నీటిమట్టం బాగా పెరిగింది. శ్రీకాళహస్తి ప్రాంతంలో కూడా స్వర్ణముఖి నది నిండుగా పారుతోంది. చెరువులు, గుంటలు నిండిపోయాయి. కైలాసగిరికి సమీపంలో ఉన్న కాలవలు కూడా నిండుగా ప్రవహిస్తున్నాయి. గిరి ప్రదక్షిణ మార్గంలో తెల్ల గణపతి ఆలయం వద్ద దేవస్థానం వేయించిన బోరులో నీళ్లు ఉబికి వస్తున్నాయి. సాధారణ రోజుల్లో కొద్దిసేపు కొడితే కానీ నీళ్ళు రావు. అయితే వరుస తుపాన్ కారణంగా భూగర్భ నీటిమట్టం పెరగడంతో తాకకుండానే బోరు నుంచి నీళ్లు వస్తున్నాయి. గిరి ప్రదక్షిణలో వెళ్లే భక్తులు, సానికులు ఈ వింతను తిలకిస్తున్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### - సిపిఐ చంద్రగిరి మండల కార్యదర్శి ఎన్. శ్రీరాములు

**విశాలాంధ్ర - చంద్రగిరి:** భారతదేశంలో మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని చంద్రగిరి మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం చంద్రగిరి పట్టణ టవర్ క్లాక్ వద్ద 69వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కెవై రాజ, రవిచంద్ర, రామారావు, శంకరయ్య, రవి పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు

**విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :** బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతి రూరల్ మండలం ఓటేరు గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు రామకృష్ణారావు జ్ఞాపకార్థం స్థాపించిన విగ్రహం వద్ద స్థానిక ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సమాజ సేవ, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర, ముఖ్యంగా అన్యాయానికి గురైన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం గురించి నిర్వాహకులు గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు సూర్యకిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, టీడీపీ అధ్యక్షులు మోహన్, అలాగే మహేష్, గోపాల్, మురుగయ్య, ఏసురత్నం, సుదర్శన్, రంగయ్య, సిద్ధారెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

## తాగునీటి కోసం
## సి. మల్లవరం ఎస్సీ కాలనీ ప్రజల ఆవేదన

**విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ మండలం సి. మల్లవరం పంచాయితీలోని ఎస్సీ కాలనీలో ప్రజలు గత మూడు దశాబ్దాలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను ఇటీవల గ్రామ సర్పంచ్ మొక్కల భారతికి తెలియజేయగా, పరిస్థితిని అర్థం చేసుకున్న ఆమె వెంటనే చర్యలు తీసుకొని తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయించినట్లు వారు తెలిపారు.ఇక ఈ అభివృద్ధి పనిని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించేందుకు ప్రయత్నిస్తూ, కూటమి నాయకులు సర్పంచ్ మొక్కల భారతి, ఆమె భర్తపై లంచం తీసుకున్నట్లు తప్పుడు ఆరోపణలు చేయడం పట్ల ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “మేమెవరికి లంచం ఇవ్వలేదు. మా సమస్యను చెప్పుకున్నాం సర్పంచ్ స్పందించి నీటి కొళాయిలు వేయించారు. ఇలాంటి ఆరోపణలు మేము సహించం” అని వారు స్పష్టం చేశారు.సామాజిక సమస్యలను రాజకీయ రంగంలోకి లాగడం తగదని, నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారం తక్షణమే ఆపాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు.

## శివుడికి గంగాభిషేకం – తరిస్తున్న భక్తజనం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** భారీ వర్షాల కారణంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో చెరువులు నిండి కలుజులు పారుతున్నాయి. కొన్ని చెరువులకు గండ్లు పడ్డాయి. స్వర్ణముఖి నదికి కూడా భారీగా నీళ్లు చేరాయి. వరుస తుపానులు కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు కైలాసగిరులు తడిసి ముద్దయ్యాయి. కొండపై ఉన్న వాగులు కూడా ఉరుకుతున్నాయి. శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామం సమీప ంలో ఉన్న కాలభైరవ గుడికి సమీపంలో వెలసిన తేనె పురీశ్వర స్వామి లింగానికి గంగమ్మ సహజంగా అభిషేకం చేస్తూ భక్తులను కనువిందు చేస్తోంది. వేసవికాలంలో కూడా ఈ వాగు ద్వారా సన్న ని నీటి పాయ శివలింగం వద్దకు చేరుకుంటుంది. వాగు ఉధృతి ఎక్కువగా ఉంటే శివలింగంపై అభిషేకం చేస్తూ ఉంటుంది. వాగు బాగా పారుతూ ఉండడంతో గంగమ్మ వేగంగా లింగంపైకి పైకి ఉరుకుతున్నది.స్థానికులు,భక్తులు ఈ దృశ్యాన్ని చూసి తరిస్తున్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు

**విశాలాంధ్ర-రేణిగుంట :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రేణిగుంట మండల సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేణిగుంట మండల సిపిఐ కార్యదర్శి వైయస్ మణి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వం, న్యాయం మరియు కుల నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఒక దార్శనికుడని ,ప్రజాస్వామ్యం మరియు సామాజిక గౌరవం కోసం జరిగే ప్రతి పోరాటానికి ఆయన ఆలోచనలు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని వారు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు మాత్రమే పరిమితం కాదని, రాజ్యాంగ హక్కులు అనుభవిస్తున్న భారత జాతి మొత్తానికి స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, మనువాద శక్తులు భారత రాజ్యాంగాన్ని కకావికలం చేస్తున్నాయని భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా మనువాదాన్ని భారత రాజ్యాంగంగా మార్చే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా భారత కమ్యూనిస్టు పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ చేపడతామని, రాజ్యాంగాన్ని నిర్వీర్యపరిచే పాలకవర్గాల ఎత్తుగడలను ఎప్పటి కప్పుడు అడ్డుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళి సుబ్బరాజు రమణ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకత జోడించి.. సాంకేతికతతో బోధించి

**విశాలాంధ్ర - తొట్టంబేడు:** మొదటి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల కృత్యాలతో ఆనందంగాపాల్గొన్నారు.బాలు రాసిన నీతి కథలు,బాల గేయాలు యూట్యూబ్ ద్వారా ప్రదర్శన చేసారు.ఆట, పాటలతో అభినయాలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు.

## మండలంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి ఈ రోజు మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఇందులో రమా, సోమనాథ్, నంది మాధవ్, శుభాష్ గోపీ అంబేద్కర్ విగ్రహంపై పూలమాలలు వేసి గౌరవాభివందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమానత్వం, సాంఘిక న్యాయం, విద్యతో సాధికారత వంటి విలువలను అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం ప్రతిబింబిస్తోందని గుర్తుచేశారు. ఆయన బోధనలను ప్రతి తరానికి చేరవేయడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ గారి దీక్ష, సేవాస్ఫూర్తిని స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటామని నాయకులు తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమం గుడిపాల మండలంలో ఓ అద్భుతమైన ఏకత్వ వాతావరణాన్ని సృష్టించింది.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### - అక్షింతల కృష్ణ యాదవ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీడీపీ శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెం గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. స్వతంత్ర్య భారతదేశ మొదటి ఆర్థిక శాఖ మంత్రి అని లెలలిపారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ క్యాక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బత్తిరెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, రామచంద్రయ్య, గోపాలకృష్ణ, దొరైరాజ్, సుభాషిణి, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంపూర్ణ వికాసమే బాలోత్సవ లక్ష్యం

విశాలాంధ్ర - గంగవరం : బాలల పరిపూర్ణ వికాసానికి కృషి చేయటమే లక్ష్యంగా పెట్టుకుని బాలోత్సవాన్ని నిర్వహించారని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొ న్నారు. శనివారం పలమనేరులోని ఓఎల్ ఎల్ పాఠశాలలో పలమనేరు బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 3000 మందికి పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలోత్సవ విజయవంతానికి కృషి చేసిన బాలోత్సవకమిటీ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ యుగంధర్ బాబును, కమిటీ సభ్యులను అభినందించారు. పిల్లల్లో దేశభక్తి, విలువలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు తులసినాథం నాయుడు మాట్లాడుతూ పిల్లల్లో అంతర్గతంగా ఉన్న శక్తులను బయటకు తీయడానికి ఈ బాలోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు జీవి రమణ, మాధవరెడ్డి,, శ్రీరామచంద్ర మూర్తి, సిద్ధార్థ, పుష్ప, హిమజ,నరేంద్రబాబు, సీతారామయ్య, గిరిధర్ మూర్తి, సుదర్శ నాచారి ఆనంద్ బెన్, కుమార స్వామి, పురుషోత్తం, ఆనంద తీర్థరావు, జె టి డి ధనంజ య,నరసింహులు,బ్రహ్మానందం, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి, పలమనేరు బాలాజీ, ఎంఈఓ లు వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం,దేవేంద్ర,రజిని, రాజశేఖర్,భాస్కర రామారావు, ఆనంద్ బాబు, తదితరులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతు పొలంలో మామిడి చెట్లు నరికిన దుండగులు

విశాలాంధ్ర - గుడిపాల: మండలం బొమ్మసముద్రం గ్రామ పరిధిలో జరిగిన విచారకర ఘటనతో స్థానిక మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొమ్మసముద్రం కోటూరు గ్రామానికి చెందిన రైతు మాధవి భర్త పేరు రాజా సాగుచేస్తున్న సర్వే నంబర్లు 224, 225లోని 0.50 సెంట్ల భూమిలో ఆమె ఎంజాయ్‌మెంట్ ఆధారంగా సాగు చేస్తూ ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పట్టాదారు పుస్తకం జారీ కాలేదని తెలుస్తోంది. ఈ పరిధిలో ఉన్న దాదాపు 80 మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు క్రూరంగా నరికివేయడంతో, ఆ కుటుంబం తీవ్రంగా మానసికంగా కుంగిపోయింది. సంవత్సరాలుగా శ్రమించి పెంచుకున్న చెట్లను ఒక్కసారిగా నాశనం చేయడంతో రైతు కుటుంబం కన్నీటి పర్యంతమైంది. ఈ ఘటన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దుండగులపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను రైతులు వేడుకుంటున్నారు. అదే సమయంలో, భూమికి సంబంధించిన రికార్డులు, హక్కుల పుస్తకాల మంజూరులో కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : పేద విద్యార్థుల కోసం మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించి ప్రైవేటీకరణ రద్దు చేయాలని సత్యవేడు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్య క్షుడు సీ ఎల్ ఎన్ పల్లి సర్పంచ్ దుడ్డు వేణుగోపాల్ డిమాండ్ 'కోటి సంతకాలు' అనేది ఆంధ్రప్రదేశ్ లోని వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఒక పెద్ద ఉద్యమం, దీని ద్వారా కోటి సంతకాలను సేకరించి గవర్నర్ కు సమర్పించడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చాలని నియోజకవర్గ వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సీ ఎల్ ఎన్ పల్లి సర్పంచ్ దుడ్డు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని, లేదంటే పేదలు విద్య, వైద్యం కోల్పోతారని, నియోజకవర్గం వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుడ్డు వేణుగో పాల్ ఆవేదన వ్యక్తం చేశారు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి సంతకాలు సేకరణ విజయవంతం చేసి ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేల జగనన్నకు అండగా నిలవాలని కోరారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలో బుధవారం గంగమ్మ జాతర జరగనుంది. ఈ జాతర రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఎక్కడా లేని విధంగా పట్టణంలో ఏడుగంగల జాతర నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా పెండ్లిమండపం గంగమ్మ కమిటీ అధ్యక్షులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి ఆహ్వానించారు. తప్పకుండా వస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరా రాజేష్, జాజాల మురళి, బాబునాయుడు, బద్రి, తుమ్మ బాల తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు మీ పిల్లలదే

### : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర - కార్వేటినగరం : మన దేశ భవిష్యత్తు మీ పిల్లలదే అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ అన్నారు. శనివారం డీ.ఎం.పురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల హెచ్.ఎం నాదముని రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ రేపటి తరం మీ పిల్లలదే అని ప్రతి తల్లిదండ్రి గర్వంగా ఉండాలన్నారు. తరగతి గదిలో దేశ భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులను తల్లిదండ్రులు గౌరవించి పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు చేయూత నివ్వాలన్నారు. కార్యక్రమం లో ఎం.పీ.డీ. ఓ చంద్ర మౌళి,గ్రామ కార్యదర్శులు గోపి, అబ్జర్వర్స్ దినేష్ మరియు గ్రామస్థులు సుధాకర్,ఎలుమలై,కమిట్ చైర్మన్ త్యాగ రాజు,వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్ ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి,సుమతి, కలై వాణి,బొజ్జా రాము,రవి,కిషోర్ కుమార్, రాములు,రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేడ్కర్

విశాలాంధ్ర - చిట్టమూరు : ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పొందారని వెలుగు ఏబీఎన్ గున్నయ్య అన్నారు. చిట్టమూరు మహిళా సమాఖ్య కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపిఎం గున్నయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ఈరోజు దేశానికి మూలస్తంభమైందన్నారు. మహిళల కోసం ఆయన ఎన్నో సంస్కరణలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిసి,వెంకటక్రిష్ణ,వెంకటమ్మ,క్రిష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ ఆశయానికి కృషిచేయాలి

విశాలాంధ్ర - చిట్టమూరు : సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలని చిట్టమూరు పిసిసి డైరెక్టర్ కంటేపల్లి వెంకట రమణయ్య(దువుడు) కోరారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భ ంగా ఆరూరు పంచాయతీలోని మిట్ట దళిత వాడ ప్రైమరీ పాఠశా లలో రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది లాంటి రాజ్యాంగ రచనలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమన్నారు. స్వేచ్ఛ, సమానత్వం సాధన కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి బాబాసాహెబ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బల్లి రంగయ్య, గిరి,గురునాథం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నాయకులు నిర్వహించారు. నాయకుల మాట్లాడుతూ డాక్టర్.బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. అంబేద్కర్ రాజ్యాం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించారు. రాజ్యాంగం ద్వారా నే హరిజన, గిరిజన వర్గాలకు సంబంధించిన వారికి ఉద్యోగాలు స్థిరపడ్డారు. పల్లమాల గ్రామంలో పచ్చాలమ్మ కాలనీ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఏఎంసి చైర్మన్ యం జ్యోతి సుధాకర్ నాయుడ, మణి నాయుడు, గోపాల్ రెడ్డి, దేవతా సంజీవయ్య, కత్తి ధర్మయ్య, మాజీ సర్పంచ్ గురవయ్య, ప్రసాద్ పాల్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు దుస్థితిపై ఎంపీపీ ప్రతిమ ప్రస్తావన

విశాలాంధ్ర- సత్యవేడు: చిత్తూరులో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో సత్యవేడు మండలంలో పలుమార్గాల్లో దెబ్బతిన్న రోడ్ల దుస్థితిపై స్థానిక ఎంపీపీ ప్రతిమ ప్రస్తావించారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో పలు అంశాలను ఎంపీపీ ప్రతిమ లేవనెత్తారు. ప్రధానంగా సత్యవేడు టు ఊతుకోట,సత్యవేడు టు మాదర్పాకం,వెంకట రాజుల కండిగ టు నాగలాపురం వంటి ప్రధాన మార్గాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిని అడుక్కో గుంతగా మారింది అన్నారు. ఈ మార్గాల్లో వాహన రాకపో కలు కూడా ఇబ్బందిగా మారినట్లు ఎంపీపీ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీన్ని బాగు చేయించి వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే సత్యవేడు మండలం ఇరుగుళం హైస్కూల్ను జూనియర్ కళాశాల స్థాయికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు బాగు చేసే విషయంలో సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధికారులకు సూచించారు.

# వీధి వ్యాపారుల సదస్సును జయప్రదం చేయండి

### కరపత్రాలను విడుదల చేసిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-తిరుపతి: 2014 వీధి వ్యాపారుల హక్కులు మరియు రక్షణ చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతలు, నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ మరియు వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ తెలియజేశారు. శనివారం ఉదయం బైరాగి పట్టెడ ఏఐటీయూసీ కార్యాలయం నందు వీధి వ్యాపారుల అవగాహన సదస్సు కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ మరియు వీధి వ్యాపార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ లు నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు.. ప్రతి పూట.. ప్రతి చోటా.. మన జిల్లాలో వేలాది మంది వీధి విక్రయదారులు రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్లపై ప్రధాన కూడళ్లలో ప్రజలకు రోజువారి సమాజానికి అవసరమైనవి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారని, వీరందరి హక్కులు రక్షణ మరియు వీధి వ్యాపారుల చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతల నిబంధనలపై తిరుపతి జిల్లాలోని 6 మున్సిపాలిటీలు పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేట మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వీధి విక్రయదారులందరికీ ఈ చట్టం పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డిసెంబర్ 15వ తేదీన సోమవారం ఉ 10.00 గంలకు, తిరుపతి బైరాగిపట్టెడ, గంధమనేని శివయ్య కృష్ణా రెడ్డి భవన్ నందు నిర్వహించబడు తుందని ఈ అవగాహన సదస్సులో జిల్లాలోని వీధి వ్యాపారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని వారి హక్కులు అదేవిధంగా వారి బాధ్యతలు తెలుసుకోవాలని వీధి వ్యాపారులకు పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్డి రవి, మాట్లాడుతూ తిరుపతి నగరంలో మునిసిపల్ అధికారులు వీధి వర్తక వ్యాపారస్తులపై సమగ్ర సర్వే నిర్వహించి గుర్తింపు కార్డులు లైసెన్సులు ఇవ్వాలని అందుకోసం ఈ సదస్సు అనంతరం కార్యక్రమాన్ని తీసుకుంటుందని అందుకు ఏఐటియుసి సంపూర్ణ సహకారం అందిస్తుంది అని ఆయన అన్నారుఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ ఎం శ్రీనివాసులు అదేవిధంగా పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు పాల్గొన్నారు. ఈ కరపత్రాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మునిసిపల్ కేంద్రాలలో విడుదల చేయడం జరుగుతుందని ప్రతి వీధి వర్తక వ్యాపారానికి ఈ కరపత్రం ద్వారా కార్మికులను కలుసుకుందాం సదస్సుకు ఆహ్వానిద్దాం అన్న రీతిలో కార్మికులకు కార్మికుల వద్దకు వెళ్లే కార్యక్రమాన్ని వీధి వర్తక వ్యాపార సంఘం తీసుకొందని సదస్సు జయప్రదం కు అందరూ కలిసి రావాలి అని వారు అన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమాన త్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరాలకు ఆదర్శమని నాయకులు కొనియాడారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తిరుపతి రూరల్ మండల పరిధిలోని అంబేద్కర్ కాలనీ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం సర్పంచులు చెరుకుల జనార్దన్ యాదవ్, చెందిలి వెంకటరమణ, ముసుకు కోటేశ్వరరావు, లక్ష్మీ శివ, జానకి రామచంద్రయ్య, పిపాసి, లక్ష్మీరాజా, నాయకులు శ్రీరాములు, కిరణ్ గాంధీ పురం ఎంపిటిసి జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒల్లేరు కళ్యాణ్ జన్మదిన వేడుకలకు ఆహ్వానం

విశాలాంధ్ర-బంగారుపాలెం: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాలెం మండలం, నలగాంపల్లికి చెందిన లండన్ ఎన్నారై మరియు కళ్యాణ్ అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒల్లేరు కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా, బంగారుపాళ్యం మండల పరిధిలోని బీపీఎం కాంప్లెక్స్ దగ్గర ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తేదీ మరియు రోజు: డిసెంబర్ 7, 2025, ఆదివారం సమయం: ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కార్యక్రమాలు: కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం ఈ వేడుకలకు, అన్నదాన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ప్రజలు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని కళ్యాణ్ అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నారై ఒల్లేరు కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

### డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య

విశాలాంధ్ర-తిరుపతి: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రేణిగుంట ప్రధాన కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య మాట్లాడుతూ నాడు అంబేద్కర్ గారు భారతదేశంలోని కోట్లాదిమంది అణగారిన వర్గాల అభ్యున్నతికై ఎన్నలేని కృషిచేసి, వారి హక్కులకు భంగం కలగకుండా రాజ్యాంగాన్ని అందించారని, నేడు పాలక ప్రభుత్వాలు అణగారిన వర్గాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని, వారి హక్కులను కాలరాస్తున్నారని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. యావత్ ప్రపంచం అంబేద్కర్ను ప్రశంసిస్తుంటే భారతదేశాన్ని పాలిస్తున్న మతోన్మాద బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నడం హేయమైన చర్యని ఇలాంటి దుశ్చర్యలను యావత్ ప్రజానీకం ఖండించాలని కోరారు. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో దక్కిలి మండలంలో దళితులపై అగ్రవర్ణాలు దాడి చేస్తే పోలీసులు కేసు కట్టకుండా సోద్యం చూస్తున్నారని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని ఇలాంటి పోలీస్ అధికారుల వైఖర్య మార్చుకోవాలని లేనిపక్షంలో దళిత హక్కుల పోరాట సమితి పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు బి నాగభూషణం, ఏ తులసి రాజన్, నాయకులు మురళి, రమేష్ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సోమేశ్ ప్రభు నాయుడు

విశాలాంధ్ర-బంగారుపాలెం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైయస్సార్సీపీ) రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా యువ నాయకుడు సోమేశ్ ప్రభు నాయుడు నియమించ బడినట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. ఈ కీలక పదవికి నియమించబడిన సోమేశ్ ప్రభు నాయుడు పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి ఆయన సేవలు ఎంతో దోహదపడతాయని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర-పుత్తూరు: పారిశ్రామిక రంగం పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు కామర్స్ విద్యార్థులు శనివారం ఎం.ఎస్. శివకుమార్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను సందర్శించారు. తరగతి గదిలో పొందిన సిద్ధాంతిక జ్ఞానం వాస్తవ ప్రపంచంలో అమలు జరుగుచున్న తీరును విద్యార్థులు అర్థం చేసుకోవాలని కళాశాల కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. తిరుమలయ్య అన్నారు. ఆహార భద్రత మరియు పరిశు భ్రత,నాణ్యత నియంత్రణ చర్యలు మొదలైన అంశాలను విద్యార్థులు ఈ పర్యటన వల్ల ప్రాక్టికల్ గా తెలుసుకుంటారని డాక్టర్ తిరుమలయ్య అన్నారు. పారిశ్రామిక సందర్శన వల్ల విద్యార్థులకు విలువైన అభ్యాస అనుభవం పొందడం జరుగుతుంది. విద్యార్థులు పరిశ్రమ యజమా న్యంతో జరిగిన ముఖాముఖి కార్యక్రమం వల్ల పరిశ్రమలు ఎదుర్కొం టున్న సవాళ్లు మరియు సమస్యలను అధిగమించడానికి అవలంబించిన పరిష్కారాలను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ జి. గంగయ్య, డాక్టర్ కె.శ్రీనివాసులు, నాగరాజు తదితర అధ్యాపకులు, కామర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెప్పాలమానుచేను గ్రామంలో ఆరోగ్య కార్యక్రమాల పరిశీలన

విశాలాంధ్ర-గుడిపాల: వెప్పాలమానుచేను గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమగ్ర ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య బృందం పరిశీలించింది. గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఎన్సిడి 4.0 స్క్రీనింగ్, ఫీవర్ సర్వే, కుష్టు (లెప్రసీ) సర్వే వంటి కీలక ఆరోగ్య చర్యలపై అధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణ కోసం గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ, ఇండ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచడం, చెరువులు సుంకాలు, నీటి నిల్వలను తొలగించడం, దోమల నివారణ చర్యలు పాటించడం వంటి సూచనలు వైద్య సిబ్బంది అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎన్ఎం గిరిజ, ఆశా కార్యకర్త బుజ్జమ్మ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, పర్యావరణ పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించారు. అదేవిధంగా, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ గ్రామస్తులు తప్పనిసరిగా ఎన్సిడి 4.0 స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారులు సూచించారు. హైపర్టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స పొందేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని వివరించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

## అంబేద్కర్కు మున్సిపల్ కార్మికులు ఘన నివాళి

విశాలాంధ్ర-వెంకటగిరి: ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నాం ఎందుకంటే ఈరోజు మున్సిపల్ రంగంలో మేం పని చేస్తున్నామంటే అది భారత రాజ్యాంగం చట్టం ముఖ్యంగా పని గంటలు 8 గంటలుగా నిర్ణించబడ్డ విధానం మహిళలకు సమానత్వపు హక్కులను ఇవ్వడం జరిగింది మరియు ప్రతి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అన్న చట్టాన్ని తీసుకొని వచ్చిన అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తామని వారు అన్నారు అదేవిధంగా ప్రస్తుతం వెంకటగిరిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ మరియు అంబేద్కర్ భవనం నిర్మించే దిశగా ప్రభుత్వం సహాయం చేయాలి అని వారు మాట్లాడారు న్యాయవ్యవస్థ ఎంత నిర్దిష్టంగా ఉన్నది అని అంటే దాని యొక్క ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది మాత్రమే అని చెప్పుకోవాలి 42 వ రాజ్యాంగ సవరణ ప్రకారం దేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా ప్రకటించబడింది . ఇలాంటి రాజ్యాంగం ఇచ్చినటువంటి భారతరత్న అంబేద్కర్ కి నివాళులు అర్పిస్తున్నాం వారి ఆశయాలను నెరవేర్చేదిశగా ముందుకు వెళ్తామని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు. ఈశ్వరయ్య, కందప్ప, వేణు మురళి చంద్రశేఖర్ ,రంగ సుబ్బరాయుడు. సుధాకర్, రాజశేఖర్. నాగేశ్వరరావు ,నరేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నగరి, నింద్రా, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

విశాలాంధ్ర-పుత్తూరు/నగరి: నగరిలో ఉన్న రాజకీయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధానంగా నగరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు వడమలపేట మండలాలను తిరుపతి జిల్లాలో నగరి విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది అప్పుడే ప్రజలు వ్యతిరేకించినప్పటికీ అలానే కొనసాగించారు కానీ నగరి నింద్ర విజయపురాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతామని ప్రతిపక్ష నాయకులు ప్రస్తుతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా నగరిని నియోజకవర్గాన్ని పూర్తిగా తిరుపతి జిల్లా కలుపుతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది కానీ తిరుపతి జిల్లాల కలపడం లేదని పత్రికలో రావడానికి చూసి మూడు మండలాల ప్రజలు ఆవేదన చెందారు అన్ని విధాలుగావిద్యా వైద్య ఆరోగ్యపరంగా రవాణ సౌకర్యం పరంగా తిరుపతి జిల్లా ఈ మూడు మండలాలనూ తిరుపతిలో జిల్లాలో కలపాలని అంతవరకు భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించు కుంటామని ఈరోజు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం ఓం శక్తి గుడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదండయ్య బాబు మదన కుమార్ నిజాం వేలన్ సోము సుబ్రహ్మణ్యం భాష మనీ రాజవేలు వీరయ్య అమీదు రవి అహ్మదా ముజీబ్ సురేషబాబు ముత్తురాజు కోటి వీరితోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నల్లపనేని మురళి మోహన్‌కు సత్కారం

**విశాలాంధ్ర-పుత్తూరు:** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా నల్లపనేని మురళి మోహన్ (చిన్న బాబు) నియమితులయ్యారు. తిరుపతిలో తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్. గంజి మాధవయ్య మరియు తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, తడుకు సింగిల్ విండో చైర్మన్ కరుణ యాదవ్, పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర-పలమనేరు:** పట్టణంలో స్థానిక కార్యాలయము నందు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని తరిగొండ మణి అధ్యక్షతన ఘనంగా ఏఐబిఎస్పి నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి.మునిరత్నం, జిల్లా యువజన నాయకులు సోమరాజు, పార్థసారధి, గుర్రం సుబ్రహ్మణ్యం, సరస్వతి, నారాయణ శెట్టి, మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం భారతదేశముతో పాటు ప్రపంచ దేశాల్లో ఆయన ఆలోచన విధానాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద, వాణి, మంజునాథ్, శాంతమ్మ, వినోద్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర-పెద్దపంజాణి:** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షులు రెడ్డప్ప అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డా. అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు ఒక శక్తి ప్రజాస్వామ్యానికి సామాజిక సమానత్వానికి ప్రతీక ఆయన బాల్యం నుండి ఎన్నో వివక్షలను ఎదుర్కొన్నా విద్యను అభ్యసించి అపారమైన జ్ఞానాన్ని సంపాదించారు అని చెప్పినారు. ఎంపీడీఓ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రపంచలోనే గొప్పది సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అనే మూడు ముఖ్యమైన విలువలను మనకు అందించారన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర-చౌడేపల్లి:** స్థానిక బస్టాండ్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాల బాలికల హాస్టల్ వార్డెన్స్ దీపారాణి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు హాస్టల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమానేసి నివాళులర్పించారు. అలాగే చౌటపల్లి అంబేద్కర్ భవనము నందు వివిధ సంఘాలు నివాళులర్పించాయి.

## విమానాలు రద్దు.. రైళ్లు సామర్థ్యం పెంపు

**విశాలాంధ్ర-దక్కిలి:** ఇండిగో విమానాల రద్దు చేయడంతో 37 ప్రీమియం రైళ్లలో 116 కోచ్‌లు పెంచేందుకు రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు ఎటువంటి అవంతరాలు జరగకుండా ఉండేందుకు దక్షిణ మధ్య రైల్వే శాఖ 18 రైళ్లలో ప్రయాణికుల సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. తూర్పు రైల్వే శాఖ 3 కీలక రైళ్లలో స్లీపర్ క్లాస్ కోచ్‌లు పెంచింది. ఇక నార్తర్న్ రైల్వే శాఖ 8 రైళ్లలో థర్డ్ ఏసీ, చైర్‌కార్ కోచ్‌లను పెంచడం జరిగింది.పశ్చిమ రైల్వే శాఖ థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లను పెంచింది. ఇక ఈస్ట్ సెంట్రల్ రైల్వే శాఖ సెకండ్ ఏసీ కోచ్‌లను అదనంగా వేయడం జరిగింది. రైల్వే శాఖ అధికారులు 10 రూట్లలో నేటి నుంచి 10వ తేదీ వరకు ప్రీమియం రైళ్లలో అదనపు కోచ్‌లు అందుబాటులో ఉంచారు.

## వి.కోటలో అంబేద్కర్‌కు ఘన నివాళి

**విశాలాంధ్ర-వి. కోట:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యువరాజ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలో జరిగిన ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ సమావేశంలో సభ దృష్టికి వచ్చిన దళితుల కాలనీల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయం సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యల త్వరితగతిన పరిష్కారానికి చర్యలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల విద్యాశాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## మీరు కష్టపడితే మీ తల్లిదండ్రుల కలలు సాకారం

**విశాలాంధ్ర-పెద్దపంజాణి:** పెద్దపంజాని మండలము రాయలపేట లోని కెవిసిఆర్ జడ్పీ హైస్కూల్ ను శనివారం ఎంపీడీఓ బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు లతో మాట్లాడుతూ మన స్కూల్ నుండి ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదు. నూటికి నూరు శాతం (100%) ఉత్తీర్ణత సాధించడమే మన లక్ష్యం అని విద్యార్థులకు తెలియజేశారు. అత్యుత్తమ గ్రేడ్లు (జిపిఏ) సాధించేందుకు మీరు మరింత తీవ్రంగా కృషి చేయాలన్నారు ఈ రోజు మీరు కష్టపడితే రేపు మీకు మంచి కాలేజీలో మంచి ఉద్యోగంలో స్థానం దక్కుతుంది అని చెప్పినారు. ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తూ ఉపాధ్యాయులుగా మీ పాత్ర చాలా కీలకం విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది రోజువారీగా విద్యార్థుల పురోగతిని సమీక్షించండి అని తెలియజేసినారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన జిల్లా ప్రోగ్రాం కమిటీ సెక్రటరీ

**విశాలాంధ్ర-పుంగనూరు:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సినీ నిర్మాత శ్రీరామ్ తల్లూరి నీ హైదరాబాదులోని వారి నివాసం నందు చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సెక్రటరీ చైతన్య రాయల్ పార్టీ నాయకులతో కలిసి కలవడం జరిగింది. నియోజకవర్గంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించడం జరిగింది ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది స్థానిక ఎన్నికల్లో గాని పార్టీ ఏర్పాటుచేసే కమిటీలలో కష్టపడిన జనసైనికులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కచ్చితంగా కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత పార్టీలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ సందీప్ చంద్ర హాసన్ బాలాజీ మహేష్ రఫీ శంకర సుధా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాల మండలంలో అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర-గుడిపాల:** గుడిపాల మండలంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఇందులో రమా, సోమనాథ్, నంది మాధవ్, శుభాష్ గోపీ అంబేద్కర్ విగ్రహంపై పూలమాలలు వేసి గౌరవాభివందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమానత్వం, సాంఘిక న్యాయం, విద్యతో సాధికారత వంటి విలువలను అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతిబింబిస్తోందని గుర్తుచేశారు. ఆయన బోధనలను ప్రతి తరానికి చేరవేయడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ దీక్ష, సేవాస్ఫూర్తిని స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటామని నాయకులు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**విశాలాంధ్ర-పుంగనూరు:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు బి నరసింహులు మాజీ కౌన్సిలర్ కృపాకర్ ఆధ్వర్యంలో దళిత సంఘాలతో కలిసి శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహులు కృపాకర్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప నాయకుడు అన్నారు సమాజంలో ఉన్న అణగారిన వర్గాలకు న్యాయం చేసే విధంగా రాజ్యాంగంలో ఎన్నో అంశాలను పొందుపరచడం జరిగిందన్నారు. దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నడిపించేందు కృషి చేయాలి

**విశాలాంధ్ర-దక్కిలి:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు నడిపించేందుకు చదువుకున్నా వారు కృషి చేయాలని తహసీల్దార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అంబేద్కర్ ని కొనియాడారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి జరిగిందన్నారు.మండలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగమే దేశ ఏకత్వానికి, సమాన హక్కులకు పునాది

**విశాలాంధ్ర-సత్యవేడు:** అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగమే దేశ ఏకత్వానికి, సమాన హక్కులకు పునాది వంటిదని సత్యవేడు అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు వెంకటరమణ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు గోవిందస్వామి, ఎంపీ రవి, పలని, సర్పంచ్ శేఖర్, సన్నాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు కుక్కర్, బిందె వితరణ

**విశాలాంధ్ర-కేవీబీ పురం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేవీబీ పురం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యం లో ఈరోజు కళత్తూరు వరద బాధితులకు ఒక కుక్కర్ మరియు ఒక స్టీల్ బిందెను విరాళంగా అందించడం జరిగింది. రోజు నిర్వహించిన మెగా పిటిఎం 3.0 లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కూనాటి సురేష్ మాట్లాడుతూ పేదలకు అండగా నిలవడమే కాకుండా విద్యాభివృద్ధిని కూడా సాధిస్తున్నట్లు తెలిపారు. కేవీబీ పురం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలోను రాష్ట్రస్థాయిలోనూ రాణిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా స్థాయిలో స్పందన, జగన్, ప్రజ్వల్ మరియు రాష్ట్రస్థాయిలో ఎన్సీమేరి నియోజకవర్గ స్థాయిలో ఏకైక విజేతగా నిలిచి రాష్ట్ర పాఠశాల అసెంబ్లీలో సాధించినటువంటి విజయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి రవికుమార్ మరియు రామాంజులు నాయుడు, గోపిరెడ్డి, చెంగారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడవికోడియంబేడులో అంబేద్కర్ వర్ధంతి



**విశాలాంధ్ర-పిచ్చాటూరు:** పిచ్చాటూరు మండలం, అడవికోడియంబేడు గ్రామంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ నాయుడు, రమేష్ రాజు, వైసీపీ మండల అధ్యక్షులు కే.వి చలపతి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె. వి భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ ఆరుముగం, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై అవగాహన

**విశాలాంధ్ర-వెంకటగిరి:** ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమం లో భాగంగా ట్రాఫిక్ మేనేజ్మెంట్, హెల్మెట్ ధారణ యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, మైనర్ డ్రైవింగ్ వంటి అంశాలపై వేదాంత కాలేజ్, పాత బస్సు స్టాండ్ వెంకటగిరి టౌన్‌లో అవగాహన కల్పించాము.

## ముగిసిన హాకింగ్స్ పాఠశాల వార్షికమహోత్సవం

**విశాలాంధ్ర-కుప్పం:** స్థానిక హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు శనివారం అత్యంత వైభవంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏడవ వార్షిక మహోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల వ్యవస్థాపకులు హఫీజ్ తెలిపారు. హఫీజ్ మాట్లాడుతూ విద్యార్థుల చక్కటి చదువులకు దీటుగా వారిలోని సహపాఠ్య కార్యక్రమాలైన కళలను, ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శించడంలో భాగమే ఈ వార్షికోత్సవమని తెలిపారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానాచార్యులు, శాస్త్రవేత్త డాక్టర్ వి. కె. జయ రాఘవేంద్ర రావు, డాక్టర్ పల్లవి, జబర్దస్త్ టీమ్ బుల్లెట్ భాస్కర్, నరేష్, జితేందర్, ఫైమా విచ్చేయడం పట్ల సంతోషాన్ని వెలిబుచ్చారు.జబర్దస్త్ టీమ్ వారి నటన, కామెడీ తల్లిదండ్రులను, విద్యార్థులను ఎంతగానో అలరించాయని,అందుకు ప్రేక్షకుల ఆనందానికి అవధులు లేవని అభివర్ణించారు. షబీర్విద్యా ప్రమాణాలలో గాని సహ పాఠ్య కార్యక్రమాలలో గాని కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రఫిక్, మల్లికార్జున్, డాక్టర్ సురేష్, మునిరత్నం, దుర్గాప్రసాద్ మరియు పాఠశాల ఉప ప్రధానాచార్యులు అరుణాసింగ్ చౌహాన్, కిండర్ గార్డెన్ కో-ఆర్డినేటర్ నదియా మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి పైపు మరమ్మతు

విశాలాంధ్ర-గూడూరు: దిత్వా ప్రభావంతో గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల ,భారీ నీటి ప్రవాహం కారణంగా మంచినీటి సరఫరా పైపులైన్ డ్యామేజ్ అవడంతో, నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతుండటంతో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టంశ్రావణి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వెంటనే మున్సిపల్ వాటర్ వర్క్ కి సంబంధించిన సిబ్బందిని పంపి లైన్ రిపేర్ చేసి నీటి సమస్యని పరిష్కరించడం జరిగింది. ఈ లోపు ట్యాంకులు ద్వారా నీటి సౌకర్యం కల్పించినందుకు, సమస్యని పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేరుద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయాలు నెరవేరుద్దామని పలువురు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాలు శనివారం శ్రీకాళహస్తిలో ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ రచన ద్వారా ప్రజలకు వచ్చిన హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన అంబేద్కర్ గురించి భావితరాలు తెలుసుకోవాలని సూచించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రశేఖర్, చిరంజీవి, శ్రీను, ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ శ్రీకాళహస్తి మండల కమిటీ ఆధ్వర్యంలో అమ్మపాలెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ యాదవ్, బత్తిరెడ్డి, రాఘవరెడ్డి, దొరైరాజ్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ నాయకులు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజూరు శ్రీనివాసులు, సిరాజ్ బాషా, పఠాన్ ఫరీద్, మునికృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఉదయ్ కుమార్, శివ, నారాయణ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో రేణిగుంటలోని అంబేద్కర్ విగ్రహానికి పూజలు చేశారు. పార్టీ నాయకులు మణి, మురళి, సుబ్బయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు మరువలేనివి



విశాలాంధ్ర-కుప్పం: రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని కుప్పంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ను పూరేగించి కుప్పం బస్టాండ్ సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పికెఎం ఉడా చైర్మన్ డా.సురేష్ బాబు, ఎపిఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, మున్సిపల్ పాలకమండలి సభ్యులు జిమ్ దాము, సోము, కడ కమిటీ సభ్యులు రాజకుమార్, నేతలు కన్నన్, మునస్వామి పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేసి ఆదుకోండి

విశాలాంధ్ర-కోట: వరదలు కారణంగా కోతకు గురై దెబ్బతిన్న రోడ్డు మార్గాన్ని మరమ్మతులు చేసి ఆదుకోవాలని కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామస్తులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విత్వా తుఫాన్ కారణంగా మామిడి కాలువ ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని దీంతో పొలాల్లోకి వెళ్ళలేక పోతున్నామని అలాగే రుద్రవరం నాయుడుపేట గ్రామాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మతులు జరిపించాల్సిందిగా వారు కోరారు.

## జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర-కె.వి.బి.పురం: రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను దురుసుగా అగ్రకులం వారిపై దురుసుగా మాట్లాడారని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తీరుకు వ్యతిరేకంగా ఆయన దిష్టిబొమ్మను కెవిబిపురంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన స్వామి యాదవ్ మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అన్ని శాఖల్లోనూ ఉన్నతాధికా రులుగా జగన్మోహన్ రెడ్డి ఆయన సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించుకుని ఆయన చేసే అవినీతి అక్రమాలకు ఎక్కడా అడ్డు చెప్పని రీతిలో పరిపాలించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని శాఖల్లోనూ బీసీ అధికారులకు ప్రాముఖ్యతనిస్తూ.. నీతి, నిజాయితీగా పనిచేసుకుపోయేలా వారికి స్వేచ్ఛను ఇచ్చిన విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. అలాంటిది నేడు ప్రభుత్వం నియమించిన సిట్, ఇతర నేర చరిత్రను వెలికి తీసే విభాగాల్లో నీతిగా పనిచేసే బీసీ అధికారులే టార్గెట్ చేసుకొని జగన్మోహన్ రెడ్డి ఏక వచనంతో దురుసుగా మాట్లాడడం హేయమైన చర్య అని అన్నారు. అనంతరం శ్రీకాళహస్తి పిచ్చాటూరు ప్రధాన మార్గంపై సాయిబాబా ఆలయం కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ నాయుడు, ముని క ృష్ణారెడ్డి, రఘు యాదవ్, సురేష్ చౌదరి, వాసు నాయుడు, నాగరాజు యాదవ్, బాలయ్య, వెంకటయ్య, పాతపాలెం నాగరాజు, మోహన్ అఖిల్, చంద్ర, మునికృష్ణ,హరి, గిరి, బాల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని ఆల్ మోటార్ వర్కర్స్ అసోసియేషన్ మెకానిక్ వర్కర్స్ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి సందర్భంగా సూళ్లూరుపేట బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు అడ్వకేట్ శ్రీ వాకాటి మల్లికార్జున్ సులూరుపేట జూనియర్ అడ్వకేట్ ఎం. సుధీర్ ప్రెసిడెంట్ కుప్పంపాటి మారియ అప్ప కార్యదర్శి కాట్రపల్లి రామ్మూర్తి మెకానిక్ వర్కర్స్ అందరూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-కల్లూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పులిచెర్ల సింగిల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయ నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు పులిచెర్ల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అధికారులు, టిడిపి నాయకులు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది కల్లూరు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## జీడి నెల్లూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కూటమి నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పెద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, యువ నాయకుడు హరీష్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, టిడిపి నాయకులు బాబు నాయుడు, ఆర్ముగం, పలువురు నేతలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను మానుకోండి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో శనివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరించడానికి రంగం సిద్ధం అయ్యిందని,దీనివల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరం అవుతుందని, ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని,ప్రజలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండదని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప,మొగసాల రాజు, నారాయణస్వామి,కార్తీక్,సర్పంచ్ వెంకటేష్,యూత్ ప్రెసిడెంట్ మహేష్,తబ్రేజ్ భాష,రమణారెడ్డి, జై కుమార్, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-పూతలపట్టు: పొలకల గ్రామ పంచాయతీ చెందిన పొలకల సంత గేటు శనివారం ఉదయం భారత స్వాతంత్ర్య సమర యోధుడు. రాజ్యాంగ నిర్మాత .దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహా నేత డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు కి పూల మాల వేసి నివాళులు అర్పించిన పొలకల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడు.ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన దళిత. బలహీన వర్గాల నాయకులు. వార్డు మెంబర్. నటరాజ. వెంకటరత్నం. విశ్వనాథం. గురప్ప. దాము అశోక్. కృష్ణయ్య. వెంకటముని. సుబ్రమణ్యం తదితరులు నివాళులు అర్పించడం జరిగినది.

## 12న అంగన్వాడీలు కలెక్టరేట్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-చిత్తూరు: అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, సంబంధించిన అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ 12 తేదీన కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు యూనియన్ నేతలు తెలిపారు.ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐసిడిసి అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు, సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు ఏఐటీయూసీ నాయకులు దాసరి చంద్ర, మణి, రఘు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు కే.ప్రేమ,జిల్లా నాయకులు కే. ప్రభావతి కె.అరుణ, యస్.సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## మల్లాంలో వరుస దొంగతనాలు

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాంలో ఓ చిరు వ్యాపారి దుకాణంలో దొంగతనం జరిగింది 20 వేలు నగదు ఒక సిలిండర్ అపకరించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది.బాధితుల కథనం మేరకు మల్లాం లిటిల్ ఏంజెల్ పాఠశాల సమీపంలో గొల్లపాలెం గ్రామానికి రిజ్వాన్ అనే ముస్లిం మహిళ తన కుటుంబీకులతో కలిసి బతుకు జీవనం సాగించడం కోసం టిఫిన్ మరియు తిను బండారాలు దుకాణం పెట్టుకొని జీవితం సాగించేది అదేవిధంగా శుక్రవారం సాయంత్రం వర్షం పడుతుండడంతో 7 గంటలకే షాప్ మూసుకొని తన ఇంటికి వెళ్ళిందని శనివారం ఉదయం నాలుగు గంటల సమయంలో దుకాణం తీసేందుకు వచ్చేసరికే దుకాణం కి వేసిన తాళాలు పగలగొట్టి ఉండడంతో లోపలికి వెళ్ళి చూసే సరికే పర్సులో పెట్టిన 10 వేల రూపాయల నగదు హుండీలో సుమారు నాలుగువేల రూపాయలు నగదు అదే విధంగా సుమారు 15 వేలు విలువచేసే కూల్డ్రింక్స్ మరియు సిగరెట్లు,తినుబండారాలు దానితోపాటు ఇండియన్ దొంగతనానికి గురైనట్లు బాధితులు తెలిపారు.మల్లాం లో ఇప్పటికే పదుల సంఖ్యలో దొంగతనాలు జరిగిన సంఘటనలు అందరికీ తెలిసినదే అయితే కోళ్ల దొంగతనం జరిగి వారం కాకముందే మరో దొంగతనం జరగడంతో భయాందోళనలో ఉన్న మల్లాం ప్రజలు అసలు మండలంలో పోలీసులు ఉన్నట్లా.. లేనట్లా..? అని మల్లాం ప్రజలు పోలీసుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి మల్లాం గ్రామంలో జరుగుతున్న దొంగతనాలు అరికట్టే దిశగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మీనాక్షి పరిశ్రమ తుఫాను సహాయక చర్యలు

విశాలాంధ్ర-చిల్లకూరు: దిత్వాతుఫాను ప్రభావం తో తీరప్రాంత గ్రామాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. మీనాక్షి విద్యుత్ పరిశ్రమ యాజమాన్యం మోమిడి, మన్నేగుంట మరియు వరగలి గ్రామాల్లో 850 కుటుంబాలకు తాజాగా వండిన ఆహార పదార్థాలను అందచేయడం జరిగింది. మీనాక్షి పరిశ్రమ ముఖ్య పాలనాధికారి బినురాఫెల్, ముఖ్య అధికారులు శివరామక్రిష్ణారావు మహాదేవల నాయకత్వం లో కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు తమ సహకారం మరియు నైతిక మద్దతు అందించారు. ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు. తీరప్రాంత గ్రామాల ప్రజలకు ఇబ్బందులలోనూ , సాధరణ పరిస్థితులు ఉన్నప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటామని పరిశ్రమ ప్రతినిధులు ప్రకటించారు.

# అపోలోలో యుఎన్ తరహా దౌత్య సదస్సు

- వివిధ దేశాల దౌత్యవేత్తల్లా ప్రతిభ చాటిన విద్యార్థులు
- వారి గ్లోబల్ అవగాహనను అభినందించిన రిజిస్ట్రార్ పోతరాజు

**విశాలాంధ్ర- చిత్తూరు :** అపోలో యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన "ది అపోలో గ్లోబల్ డిప్లొమసీ మీట్ - 2025" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐక్యరాజ్యసమితి సమావేశాలను తలపించే వాతావరణంలో జరిగిన దౌత్య సదస్సులో విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తూ అత్యున్నత స్థాయి దౌత్య ప్రతిభను ప్రదర్శించారు. వారి ఉపన్యాసాలు, వాదోపవాదాలు, డిప్లొమాటిక్ స్పందనలు హాజరైన వారిని మెప్పించాయి. ప్రపంచ శాంతి, మైనారిటీ హక్కులు, సూడాన్‌లోని ప్రస్తుత సంక్షోభం వంటి అంశాలపై విద్యార్థులు చేసిన లోతైన అధ్యయనం, గణాంకపరమైన విశ్లేషణ, సమతుల్య అభిప్రాయాలు అసలు యుఎన్ కమిటీ చర్చలను గుర్తు చేశాయి. హ్యూమన్ రైట్స్ డేను పురస్కరించుకుని అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు విద్యార్థుల గ్లోబల్ అవగాహన, దౌత్య నైపుణ్యాలను ప్రశంసించారు. అపోలోలో క్లబ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ప్రధాన ఉద్దేశ్యం కూడా ఇదేనని, విద్యార్థులలో ప్రపంచ దృక్పథం పెంచడం, వారి ప్రతిభకు అనువైన వేదిక కల్పించడం అని పేర్కొన్నారు. యూనివ ర్సి టీలో ప్రస్తుతం 28 క్లబ్‌లు విద్యార్థులే ముందుండి చురుకుగా నడుపుతున్న విషయాన్ని రిజిస్ట్రార్ ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. "అకడమిక్ జ్ఞానంతో పాటు... డిప్లొమసీ, లీడర్‌షిప్, టీమ్‌వర్క్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రొఫెషనల్ నైపుణ్యాలు ఇవన్నీ విద్యార్థులు అలవర్చుకోవడానికి క్లబ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విద్యార్థి కనీసం ఒక క్లబ్‌లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్తులో వారు ఏ వేదికలోనైనా ధైర్యంగా నిలబడగలరు" అని పిలుపుని చ్చారు. పెద్ద సంఖ్య లో హాజరైన విద్యార్థులు ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్లోబల్ ఇష్యూలపై అవగాహన, దౌత్యపరమైన ఆలోచన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఈ వేదిక కీలకమైన అడుగుగా నిలిచింది.

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబురావు అనుముల, శశాంక్ అనుముల అనే భక్తులు శనివారం బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు దాతలు హైదరాబాద్ లోని టిటిడి ఛైర్మన్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడు కు చెక్ ను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి

- ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ కె. గురవయ్య

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్ , హెచ్ఆర్ డి) కె. గురవయ్య కోరారు. ఎస్ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కే. గురవయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో శాంతి స్థాపనకు ఆయన కృషి చేశారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, ఎం. మురళి కుమార్, పి. సురేంద్ర నాయుడు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ యం. జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రెటరీ ఎం. గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు వెంకటరాజు, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, జగదీష్, శ్రీకాంత్, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

**విశాలాంధ్ర - కుప్పం:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకుని కుప్పం వైఎస్సార్ సిపి కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ మాట్లాడుతూ అతిపెద్ద రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రపంచం కొనియాడుతుంది. మనం అనుభవిస్తున్న ఈ ప్రజాస్వామిక రాజ్యంలో మనుగడ సాగించడం మనం చేసుకున్న అదృష్టంగా వర్ణించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నేతలు హాఫీజ్, మోహన్ రాం, మునిరాజ్, విజయ్, అవినేష్ తదితరులు పాల్గొన్నారు.

# డా.అంబేద్కర్ ఆధునిక యుగకర్త :యస్వీయూలో వక్తలు

**విశాలాంధ్ర-తిరుపతి సిటి :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో డా.బి. ఆర్ . అంబేద్కర్ 135 జయంతి వేడుకలను విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం ముందు వున్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, లైబ్రరీలోని విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం యస్వీయూ సెనేట్ హాల్లో జరిగిన సెమినార్ కు అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య చంద్రాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ మరాఠా ప్రాంతంలో పుట్టి పెరిగినా, భారతీయుల జీవితాలను అధ్యయనం చేసిన సామాజిక వేత్త అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ డా.అంబేద్కర్ మేధోవర్గానికి చెందిన మహావ్యక్తిగా అంచనా వేయడం మాత్రమే కాకుండా ఆధునిక సమాజ నిర్మాత అని ఈ రోజు ప్రతి వ్యక్తి వారిని జీవితాంతం గుర్తుం చుకోవాలన్నారు. బుద్ధిజం చెప్పిన సిద్ధాంతా లను అంబేద్కర్ పాటించమని చెప్పడం వెనుకవున్న సమాజిక తాత్త్వికతను అర్థం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ ను ప్రపంచం మొత్తం గుర్తిస్తుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా వచ్చిన ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ డీన్ ఆచార్య పెంచలయ్య మాట్లాడుతూ డా అంబేద్కర్ సమానత్వంతో పాటు స్వేచ్ఛ గురించి మాట్లాడాడని తెలిపారు. బరోడ మహారాజు సహకారంతో కొలంబియా విశ్వవిద్యాల యంలో ఒక్క పూట భోజనంతో డాక్టరేట్ డిగ్రీని కూడా ఆరు నెలల మందే పూర్తి చేశారని తెలిపాడు. గైక్వాడ్ మహారాజు సహకారంతో బారెట్లా డిగ్రీతో పాటు. మరో ఏడు డిగ్రీలు సాధించారన్నారు. రాజ్యాంగ నిర్మాణం , ఆర్థిక విషయాలు ,రిజర్వ్ బ్యాంక్ ప్రతిపాదన వంటి విషయాల్లో అంబేద్కర్ దూరదృష్టి మనం గుర్తుంచుకోవాలని తెలిపారు. భారతభాగ్య విధాతగా డా బి. ఆర్ . అంబేద్కర్‌ను అభివర్ణించారు. ఈ కార్యక్రమాన్ని యస్వీయూ యస్సీ, యస్సీ , బిసి సెల్ కో ఆర్డినేటర్ డ శ్రీనివాసులు, నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆచా ర్యులు, వెంకటేశ్వర్లు, సుధారాణి, సుధాకర య్య , జయచంద్ర, గోపినాయక్ , అకడ మిక్ కన్సల్టెంట్లు ,బోధనేతర సిబ్బంది ,యస్ సి , యస్ టి ,బి సి విద్యార్థి సంఘ నాయ కులు మురళి ,చిరంజీవి , నారాయణ తదితరులతో పాటుపరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో సైతం ప్రత్యేక ప్రతిభలు ఉంటుంది

- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** రాష్ట్రీయ సేవాసమితి (రాస్) సేవా నిలయంలో నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా అనేక సేవా, వినూత్న కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సుమారు 250మంది దివ్యాంగులు,వారి తల్లిదం డ్రులు, ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు హాజరైనారు. మానసిక వికలాంగులకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపురులను విశేషంగా ఆకట్టుకున్నవి. ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ దివ్యాంగులలో సైతం ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, నిరాశ, నిస్పృహ పోకుండా తనకు వచ్చిన ప్రతి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ సందర్భంగా రాస్ సంస్థ వికలాంగులకు ప్రత్యేక సేవలను గత 40సంవత్సరాలుగా చేస్తున్నదని,నిజమైన నిస్వార్థ సేవలు రాస్ అందించడంలో ముందుంటుందని, చిరంజీవి రాజ వర్షిత్ మానసిక దివ్యాంగుని లో ఉన్న అద్భుత ప్రతిభను తన పుట్టిన తేదీ సంవత్సరం తెలియజేస్తే ఒక క్షణం వ్యవధిలో ఆ వారంను చెప్పడం అనితరసాధ్యంను సాధ్యం చేసినందుకు గొప్పగా ప్రశంసించినారు. తదుపరి రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ .వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం కూడా దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు ,వసతులు కల్పించిందని తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని ,రాస్ సంస్థ దివ్యాంగులకు చేసిన సేవలకు 20 సంవత్సరాల ముందు జాతీయస్థాయి అవార్డు వచ్చిందని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్స్, చేతి కర్రలు, వినికిడి యంత్రాలు, దుప్పట్లు, చంక కర్రలు మొదలైనవి అందించినారు. పిల్లలకు బహుమతులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అమరావతి నుండి ప్రత్యేక ప్రభుత్వ ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ శివయ్య, రాస్ డైరె క్టర్ నాగరాజు, జనసేన నాయకులు రాజా రెడ్డి , మాధవయ్య, నందిని, బాలాజీ రెడ్డి, రవి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి

**విద్యతోనే సమ సమాజం సాధ్యం: డీఈవో కెవిఎన్ కుమార్**

**విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్:** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఈవో కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ.., అంబేద్కర్ ప్రజాస్వామ్యానికి దిక్సూచి చూపిన మహనీయుడన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య సాధి. కారత కోసం ఆయన చేసిన సేవలు దేశానికి శాశ్వత ప్రేరణమని పేర్కొ న్నారు. విద్యతోనే సమ సమాజం సాధ్యమని అంబేద్కర్ నమ్మకం నేటికీ సమా జానికి దారి చూపుతోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో రాజ్యాంగ విలు వలు, సమానత్వ భావన పెంచాలని సూచించారు. యువత న్యాయం, సమానత్వం వంటి విలువలను ఆచరణలో పెట్టి దేశ ప్రగతికి తోడ్పడాలని డీఈవో పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి విద్యారంగం బలపడటం అత్యవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ అధికారి ధనుంజయ నాయుడు, అకడమిక్ మానిటరింగ్ అధికారి డా. చంద్రశేఖర్ నాయుడు, సమగ్ర శిక్ష అధికారులు డా.సుధాకర్, మీనాక్షి, సారథి, పుష్ప, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**విశాలాంధ్ర- చిత్తూరు:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో బిఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిత్తూరు దర్గా కూడలి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, నగర మేయర్ ఆముద, చూ డా చైర్మన్ కటారి హేమలత, ఎస్సీకార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజ్, తదితర నేతలు, వివిధ సంఘాల ప్రతినిధులు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌దేశానికిచేసినసేవలనుకొనియాడారు.